## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి: 1, సంచిక: 68 | volume::1, Issue:68 | సోమవారం 06 అక్టోబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## డార్జిలింగ్ విషాదంపై మోడీ ఆవేదన...



పశ్చిమబెంగాల్‌ను భారీ వర్షాలు ముంచెత్తాయి. డార్జిలింగ్‌లో కొండచరియలు విరిగిపడి దాదాపు 17 మంది ప్రాణాలు కోల్పోయారు. అంతేకాకుండా పలువురు గాయపడ్డారు. ఈ ప్రమాదంపై ప్రధాని మోడీ విచారం వ్యక్తం చేశారు. డార్జిలింగ్‌లో వంతెన ప్రమాదంలో ప్రాణనష్టం జరగడం తీవ్ర బాధాకరం అన్నారు. తన ఆలోచనలన్నీ మృతుల కుటుంబాలతోనే ఉన్నాయని పేర్కొన్నారు. ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాలకు సంతాపం తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఇక గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిచారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్‌లో మోడీ ఆవేదన వ్యక్తం చేశారు.పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ కొండల్లో కుండపోత వర్షాలు కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. భారీ విధ్వంసం సంభవించింది. ఈ ఘటనలో 17 మంది మృతి చెందారు. అనేక గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. మృతుల్లో చిన్నారులు ఎక్కువగా ఉన్నారు. ఘటనా స్థలాల్లో భద్రతా బలగాల సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మరో వైపు సిలుగుడి-మరిక్ ప్రాంతాలను కలిపే బాలసోన్ నదిలోని ఇనుప వంతెన దూదియా దగ్గర కుప్పకూలింది. దీంతో రాకపోకలను నిలిపివేశారు. కలింపాంగ్ జిల్లాలో భారీ వర్షాల కారణంగా పరిస్థితి దారుణంగా మారింది.అలాగే 717 జాతీయ రహదారిపై కొండచరియలు విరిగి పడడంతో సిక్కిం-సిలిగుడి మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అధికారులు తెలిపారు. ఇక భూటాన్‌లో భారీ వర్షాలతో బెంగాల్‌కు ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని.. ప్రజలందరూ సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.

## భారత్‌కు మరిన్ని ఎస్-400 వ్యవస్థలు..



– ఇంకొన్ని - 400 వైమానిక రక్షణ వ్యవస్థలను కొనుగోలు చేసే యోచనలో భారత్..!

ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎస్-400 వైమానిక రక్షణ క్షిపణి వ్యవస్థలు బాగా పనిచేసినందున, రష్యా నుంచి భారత్ మరిన్ని ఎస్-400 వైమానిక రక్షణ వ్యవస్థలను కొనుగోలు చేసిన యోచనలో ఉంది. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ఈ ఆయుధ వ్యవస్థ అత్యంత ప్రభావవంతంగా పనిచేసినందున ఈ విషయాన్ని భారత్ పరిశీలిస్తోందని రక్షణ వర్గాలు తెలిపాయి. ఈ డిసెంబర్‌లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌లో పర్యటించే సందర్భంగా చర్చల్లో ఈ కొనుగోలు ప్రతిపాదన కీలక అంశంగా ఉండవచ్చని తెలుస్తోంది. 2018 అక్టోబర్‌లో భారత్, రష్యాతో 5 బిలియన్ డాలర్ల ఒప్పందం కుదుర్చుకుని 5 ఎస్-400 గగన రక్షణ క్షిపణి వ్యవస్థలను కొనుగోలు చేసింది. అమెరికా ఈ ఒప్పందం కారణంగా కౌంటరింగ్ అమెరికాస్ అడ్వర్సరీస్ శాంక్షన్స్ యాక్ట్ కింద ఆంక్షలు విధించవచ్చని హెచ్చరించినప్పటికీ ఈ ఒప్పందం కొనసాగింది. ప్రస్తుతం మూడు స్క్వాడ్రన్‌లు భారత్‌కు సరఫరా అయ్యాయి. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎయిర్ ఫోర్స్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌ను మరిన్ని ఎస్-400 వ్యవస్థల కొనుగోలు గురించి ఆయన్ను ప్రశ్నించగా, ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. "ఈ వ్యవస్థ చాలా బాగా పనిచేసింది. మరిన్ని ఇలాంటి వ్యవస్థల అవసరం ఉంది. ఎన్ని కొనాలనే అంశానికి ఎలాంటి పరిమితి లేదు. అయితే, మరిన్ని కొనుగోలు చేయాలనే ప్రణాళికల గురించి అనే వివరాలపై నేను మాట్లాడటం లేదు" అని ఏపీ సింగ్ అన్నారు.

## కడప జిల్లాలో అమానుషం...

కడప జిల్లాలో నిప్రొద్దుటూరు శ్రీరామ్ నగర్‌లో దారుణం ఘటన వెలుగులోకి వచ్చింది. కన్నతల్లి లక్ష్మీదేవిని కొడుకు యశ్వంత్ రెడ్డి హత్య చేశాడు.యశ్వంత్ రెడ్డికి కొన్నేళ్లుగా మానసిక స్థితి సరిగా లేదు. ఈ క్రమంలో తనను తల్లి తిట్టిందని కూరగాయల కత్తితో గొంతుకోసి యశ్వంత్ రెడ్డి హత్యచేశాడు. వంటింట్లో లక్ష్మీదేవి ఉండగా ఆమెతో గొడవ పడ్డాడు యశ్వంత్ రెడ్డి. కత్తితో విచక్షణ రహితంగా దాడి చేసి హత్య చేశాడు. వంటింట్లో రక్తపు మడుగులో పడి ఉన్న తల్లిని అలాగే ఈడ్చుకుంటూ ఇంటి బయట పడేశాడు యశ్వంత్ రెడ్డి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది.తల్లి లక్ష్మీదేవి ఈశ్వర్‌రెడ్డి నగర్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. నిందితుడు యశ్వంత్ రెడ్డి బీటెక్ పూర్తి చేసి, ఉద్యోగ అన్వేషణలో ఉన్నాడు. తల్లిని హత్య చేసే సమయంలో తండ్రి విజయ భాస్కర్‌ని గదిలో బంధించాడు యశ్వంత్ రెడ్డి. తాను దుస్తులు మార్చుకోడానికి గదిలోకి వెళ్లగా బయట నుంచి తలుపుకి గడియ పెట్టాడు. అనంతరం వంట గదిలోకి వెళ్లి తన భార్య లక్ష్మీదేవిని అత్యంత దారుణంగా తన కుమారుడు యశ్వంత్ రెడ్డి హత్య చేశారని కన్నీరు మున్నీరుగా విలపించాడు విజయ భాస్కర్. ఈ ఘటనపై విజయ భాస్కర్ పోలీసులకు సమాచారం అందజేశారు. ఫిర్యాదు మేరకు నిందితుడు యశ్వంత్ రెడ్డిని అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు కడప జిల్లా పోలీసులు.

## చిరస్మరణీయంగా ఉండే వ్యక్తుల్లో కాకా ఒకరు: మంత్రి పొన్నం




రాజకీయాల్లో కొన్ని పేర్లు చిరస్మరణీయంగా ఉండే వ్యక్తుల్లో కాకా ఒకరని రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.స్వయంగా కార్మిక నాయకుడి నుండి రాష్ట్ర మంత్రిగా కేంద్ర మంత్రి గా సీడబ్లూసీ సభ్యులుగా పదవులకు వన్నె తెచ్చిన నేత కాకా ఆయన కొనియాడారు. ఆదివారం రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం వెంకట్ స్వామి 96 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకట్ స్వామి, ఎమ్మెల్యే వినోద్ ,రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, పార్లమెంట్ సభ్యుడు వంశీ కృష్ణ, మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంతరావు, ఇతర ముఖ్య నేతలు పాల్గొని జ్యోతి ప్రజ్వలనం చేసి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ వెంకటస్వామి కేంద్ర ,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గా కార్మిక చట్టాల్లో సంస్కరణలు తీసుకవచ్చారని, కార్మిక నాయకుడిగా బడుగు బలహీన వర్గాల గొంతుకగా నిలిచారని తెలిపారు. కార్మిక హక్కుల కోసం పోరాడే వారు కాకాను స్మరించుకోవాలన్నారు. కార్మికులను వారి కుటుంబానికి ఒక అభినవ సంబంధం ఉందని, తెలంగాణ ఉద్యమంలో వారు ఇచ్చిన స్ఫూర్తితో పోరాటం చేశామని గుర్తు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కు ఎన్ని అడ్డంకులు, అవరోధాలు వచ్చిన ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టోల్ గేట్ల వద్ద కొత్త రూల్స్...





- టోల్‌గేట్ల వద్ద ఫాస్టాగ్‌పై కేంద్రం రెండు కొత్త నిబంధనలు...
- ఫాస్టాగ్ లేని వాహనాలకు యూపీఐతో చెల్లించే అవకాశం...

జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం ఒక ముఖ్యమైన కబురు చెప్పింది. టోల్‌గేట్ల వద్ద ఫాస్టాగ్ చెల్లింపుల విషయంలో రెండు కీలకమైన కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. ఈ మార్పుల వల్ల ఫాస్టాగ్ లేని వాహనదారులకు కొంత ఊరట లభించనుంది. కొత్త నిబంధనలు నవంబర్ 15 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. ఇప్పటివరకు ఫాస్టాగ్ లేని వాహనాలు టోల్ ప్లాజాల వద్ద సాధారణ రుసుముకు రెట్టింపు మొత్తాన్ని నగదు రూపంలో చెల్లించాల్సి ఉండేది. కేంద్రం ఈ నిబంధనను సవరించింది. ఇకపై ఫాస్టాగ్ లేనివారు నగదు రూపంలో చెల్లిస్తే యథావిధిగా రెట్టింపు రుసుము వసూలు చేస్తారు. అయితే, వారికి యూపీఐ ద్వారా చెల్లించే కొత్త అవకాశాన్ని కల్పించారు. యూపీఐ ద్వారా చెల్లింపు జరిపితే సాధారణ రుసుముకు 1.25 రెట్లు చెల్లిస్తే సరిపోతుంది. ఉదాహరణకు, సాధారణ టోల్ రూ.100 అనుకుంటే, ఫాస్టాగ్ ఉన్నవారు రూ.100 చెల్లిస్తారు. ఫాస్టాగ్ లేనివారు నగదు ఇస్తే రూ.200, అదే యూపీఐ ద్వారా చెల్లిస్తే రూ.125 చెల్లించాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. అదేవిధంగా, ఫాస్టాగ్ ఉన్న వాహనదారులకు కూడా కేంద్రం మరో కొత్త నిబంధనను తీసుకొచ్చింది. వాహనానికి ఉన్న ఫాస్టాగ్ ఖాతాలో తగినంత డబ్బు ఉన్నప్పటికీ, టోల్‌గేట్ వద్ద సాంకేతిక కారణాల వల్ల స్కానింగ్ వ్యవస్థ ఫెయిల్ అయి డబ్బులు కట్ కాకపోతే, ఆ వాహనదారులు ఎలాంటి రుసుము చెల్లించకుండా ఉచితంగా వెళ్లిపోవచ్చు. ఈ నిర్ణయంతో టోల్ ప్లాజాల వద్ద సిస్టమ్ వైఫల్యాల వల్ల ప్రయాణికులకు కలిగే ఇబ్బందులకు తెర పడనుంది.

## అమెరికాలో దుండగుడి కాల్పుల్లో హైదరాబాద్ విద్యార్థి మృతి

- ఉదయం డాలస్ నగరంలో కాల్పుల ఘటన...
- ప్రాణాలు కోల్పోయిన చంద్రశేఖర్...



అమెరికాలో తుపాకీ సంస్కృతి మరోసారి పడగవిప్పింది. ఓ దుండగుడు విచక్షణ రహితంగా జరిపిన కాల్పుల్లో హైదరాబాద్ విద్యార్థి పోలే చంద్రశేఖర్ మృతి చెందాడు. చంద్రశేఖర్ స్వస్థలం హైదరాబాద్ లోని ఎల్బీనగర్. బీడీఎస్ అనంతరం ఉన్నత చదువుల కోసం అతడు అమెరికా వెళ్లాడు. డాలస్ నగరంలో ఉదయం జరిగిన ఈ కాల్పుల ఘటనలో అతడు ప్రాణాలు కోల్పోయాడు. చంద్రశేఖర్ ఓ పెట్రోల్ బంకులో పార్ట్ టైమ్ ఉద్యోగం చేస్తున్నాడు. పెట్రోల్ కోసం వచ్చిన ఓ వ్యక్తి కాల్పులు జరపడంతో చంద్రశేఖర్ మృతి చెందాడు. దాంతో హైదరాబాద్ లోని అతడి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. చంద్రశేఖర్ మరణవార్త విని కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. చంద్రశేఖర్ మృతదేహాన్ని భారత్ కు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

## తిరుమల తరహాలో శ్రీశైలం క్షేత్రం..

–సీఎంకు పవన్ కీలక ప్రాతిపాదనలు...



రాష్ట్రంలో తిరుమల తర్వాత అత్యంత ప్రాచుర్యం కలిగిన పుణ్యక్షేత్రం శ్రీశైలం. శ్రీవారిని దర్శించుకునే మాదిరిగానే మల్లిఖార్జున స్వామిని కూడా భక్తులు దర్శించుకుంటారు.తెలుగు రాష్ట్రాలే కాదు కర్ణాటక, తమిళనాడు నుంచి భక్తులు భారీగా తరలివచ్చి స్వామికి మొక్కులు కోరుకుంటారు. అయితే శ్రీశైలం ఆలయాన్ని తిరుమల తరహాలో అభివృద్ధి చేయాలనే అభిప్రాయం ప్రతి ఒక్కరిలో ఉంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.

ఈ మేరకు ఆదివారం క్యాంపు కార్యాలయంలో శ్రీశైలం దేవాలయ అభివృద్ధి ప్రణాళికలపై దేవాదాయ, అటవీ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, దేవాదాయశాఖ, అటవీ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. తిరుమల తరహాలోనే శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. అటవీ ప్రాంతంలో ఉన్న శబరిమల లాంటి దేవాలయాల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను అధ్యయనం చేసి శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేద్దామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రతిపాదించారు.

## పెట్రోల్ బంక్‌లో సౌకర్యాలు లేవా..!




పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు లంభించే సౌకర్యాలపై సంబంధిత అధికారులు ఓ కీలక ప్రకటన జారీచేశారు.వినియోగదారులకు వివిధ సౌకర్యాల గురించి వివరిస్తూ సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయాల్సిందిగా ఆ ప్రకటనలో కోరారు.పెట్రోల్ బంకుల్లో మంచి నీళ్ల లేకపోయినా, వాహనాలకు గాలి సౌకర్యం లేకపోయినా, టాయిలెట్ వాడుకోవడానికి అవకాశం లేకపోయినా, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ మందులు అందుబాటులో లేకపోయినా ఫిర్యాదు చేయాలని వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.అలాగే పెట్రోలు, డీజిల్ కల్తీ జరిగినాపెట్రోల్, డీజిల్ కొలతలు తేడా వచ్చినా, కొనుగోలుదారులపై పెట్రోల్ బంకు సిబ్బంది దురుసుగా ప్రవర్తించినాపెట్రోలు బంక్ యజమాని, సిబ్బందిపై ఫిర్యాదు చేయవచ్చని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. ఫిర్యాదు చేయడానికి ఈ క్రింది నెంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.ఇండియన్ ఆయిల్-1800233355 భారత్ పెట్రోలియం-1800224344 హెచ్పీసీఎల్-18002333555 రిలయన్స్-18008919023 ఈ సందర్భంగా ప్రజలు అవినీతి అంతం వైపు అడుగులు వేయాలని అధికారులు తెలిపారు. కల్తీకి దూరంగా 'మేలుకో వినియోగదారుడా' అంటూ సదరు ప్రకటనలో రాసుకొచ్చారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు జిల్లా కలెక్టర్ ఎం. హరిత



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ -05 ( మన వార్త ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్నిరద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని వెల్లడించారు.

## స్థానిక ఎన్నికల సమరానికి బీఆర్ఎస్ వ్యూహం



**కోరుట్ల, అక్టోబర్ 5 మన వార్త ప్రతినిధి**
కోరుట్ల నియోజకవర్గంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం బీఆర్ఎస్ పార్టీ సన్నాహాలు వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలో మెట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బి.ఆర్.ఎస్. జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ నేతృత్వంలో విస్తృత సమావేశం జరిగింది.సభలో మాట్లాడుతూ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదు. "రైతు రుణమాఫీ ఎక్కడుంది? పాలన పూర్తిగా స్తంభించి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రజల కోసం పనిచేసే ఉద్యమ పార్టీ అని, అధికారంలో ఉండటం కంటే ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. "కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ కాగితాలపైనే మిగిలిపోయాయి. కార్యకర్తలు ప్రతి గడపలోకి వెళ్లి కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేయాలి" అని పిలుపునిచ్చారు.సమావేశం ముగింపు సందర్భంగా స్థానిక సంస్థల్లో బీఆర్ఎస్ ఘన విజయానికి కట్టుబడి పనిచేయాలని నాయకులు ఏకగ్రీవంగా నిర్ణయించారు. సమావేశానికి వివిధ మండలాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## మల్యాలలో మరోసారి దసరా ఉత్సవాలు



**మల్యాల, అక్టోబర్ 05(మన వార్త ప్రతినిధి)**
మల్యాల తూర్పువాడ వద్ద ఉన్న మైసమ్మగడి వద్ద వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి మరోసారి దసరా పండగను జరిపారు. ఈ ఏడాది దసరా ఉత్సవాలు గాంధీ జయంతి రోజే రావడంతో జంతుబలికి ప్రత్యామ్నాయంగా గుమ్మడికాయ బలిచ్చి ఉత్సవాలను నిర్వహించారు. దీంతో నేడు అమ్మవారికి పొట్టేళ్లతో మరోసారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మరోసారి పూజలు నిర్వహించినట్లు కులసంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున గ్రామంలోని వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజలు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

## పార్టీ మండల అధ్యక్షుడి సస్పెన్షన్ అవాస్తవం అన్న అధినేతలు



**జహీరాబాద్, అక్టోబర్ 5 (మన వార్త):** కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ మండల స్థాయి అధ్యక్షుడు సస్పెన్షన్ అని వచ్చిన వార్తల్లో వాస్తవం లేదని సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ప్రకటించినట్లు జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఎంపి సురేష్ కుమార్ షెట్కార్, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి, స్థానిక నాయకులు జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామిని కలిసి స్థానిక పార్టీ వ్యవహారాలను వివరించినట్లు తెలిపారు. సమావేశం అనంతరం, జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా పి నర్సింహారెడ్డి సస్పెన్షన్ అవాస్తవమని, నర్సింహారెడ్డి జహీరాబాద్ మండల అధ్యక్షుడిగా కొనసాగుతా దని ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్, డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, సోసైటి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి రాములు, ధనసిరి మల్లికార్జున్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కుతుబోద్దిన్, నర్సింహారెడ్డి, పి నాగిరెడ్డి, అక్బర్, జగన్మోహన్, రాజు, శ్రీకాంత్ రెడ్డి, అక్తర్ గోరి,అరుణ్ కుమార్, హర్షవర్ధన్ రెడ్డి, నథానియల్, జగదీశ్వర్ రెడ్డి, ఇమామ్ పటేల్, నరేష్ బబ్లూ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్కానిపేట ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక..




**ఇల్లంతకుంట,అక్టోబర్ 05 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండలంలోని ముస్కానిపేట గ్రామంలో ఆదివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది.ఈ ఎన్నికల్లో తునికి ఆనందం అధ్యక్షుడిగా,బొమ్మర వేణి రాజు ఉపాధ్యక్షుడిగా,తునికి తిరుపతి క్యాషియర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతన కమిటీ ఎన్నికైన అనంతరం అధ్యక్షుడు తునికి ఆనందం మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం అన్ని విధాల కృషి చేస్తాను.మద్దతు ఇచ్చిన ముదిరాజ్ సంఘ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజేశం,సత్తయ్య,నరేందర్,ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట మండల గౌడ సంఘం అధ్యక్షుడిగా గజ్జెల రాజశేఖర్ గౌడ్ నియామకం



**ఇల్లంతకుంట,అక్టోబర్ 05 (మన వార్త ప్రతినిధి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన గజ్జెల రాజశేఖర్ గౌడ్‌ను ఇల్లంతకుంట మండల గౌడ సంఘం అధ్యక్షుడిగా జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు చిదుగు గోవర్ధన్ గౌడ్ నియమించారు.ఆదివారం జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని గజ్జెల రాజశేఖర్ గౌడ్‌కు అందజేశారు.ఈ సందర్భంగా చిదుగు గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ గత కొంతకాలంగా గజ్జెల రాజశేఖర్ గౌడ్ గౌడ వర్గ ఐక్యత,సంఘ బలోపేతం కోసం కృషి చేస్తూ వచ్చినందున ఆయన సేవలను గుర్తించి ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు.రానున్న రోజుల్లో గౌడ వర్గ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు,భవన నిర్మాణం తదితర అంశాల్లో మరింత కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## డెంగ్యూ వ్యాధితో విద్యార్థి మృతి గ్రామంలో అలుముకున్న విషాదఛాయలు...



**చిన్న శంకరంపేట అక్టోబర్ 5( మన వార్త ప్రతినిధి)**
డెంగ్యూతో ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన చిన్న శంకరంపేట మండలం ఎస్ కొండాపూర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది, చిన్న శంకరంపేట మండలం ఎస్ కొండాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి శ్యామ్ పుష్పలత దంపతుల కుమారుడు కుమ్మరి ప్రభాస్ 20 హైదరాబాదులోని కూకట్పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు పది రోజుల క్రితం అనారోగ్యానికి గురికాగా ఇంటికి వచ్చి మెదక్ లోని ప్రైవేట్ దావఖానాలో వైద్య పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ వ్యాధిగా నిర్ధారణ కావడంతో అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించాలని వైద్యులు సూచించడంతో నాలుగు రోజుల క్రితం సికింద్రాబాద్ లోని యశోద హాస్పత్రికి తరలించారు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. అందరితో కలగలుపుగా ఉండే ప్రభాస్ ఆకస్మికంగా మృతిచెందడంతో ఎస్ కొండాపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి,

## గురుకుల ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులకు దర్శకుడు వేణు శ్రీరామ్ సానుకూల స్పందన



**కోరుట్ల అక్టోబర్ 05 మన వార్త ప్రతినిధి**
ప్రముఖ సినీ దర్శకుడు వేణు శ్రీరామ్ దసరా పండుగ సందర్భంగా తన సొంత గ్రామమైన జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలంలోని మూడు బొమ్మల మేడిపల్లి కి విచ్చేసిన నేపథ్యంలో ఆదివారం గురుకుల ఫైన్ ఆర్ట్స్ స్కూల్ ఏదులాబాద్, మల్కాజ్గిరి విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గురుకుల ఫైన్ ఆర్ట్స్ స్కూల్ విద్యార్థులకు తాము తీయబోయే కొత్త సినిమాలలో అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా డైరెక్టర్‌ను కోరారు. ఈ స్కూల్‌లోని లలిత కళల విద్యార్థులు ఇప్పటికే మల్లేశం, ఉగ్రం, మేము ఫేమస్ వంటి చిత్రాలలో నటించి తమ ప్రతిభను చాటుకున్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాల బడుగు బలహీన వర్గాల పిల్లలతో పాటు అన్ని వర్గాల విద్యార్థులు ఈ స్కూల్‌లో శిక్షణ పొందుతున్నారు. మెట్ పల్లి పట్టణంతో పాటు పరిసర గ్రామాల విద్యార్థులు కూడా ఇక్కడ నేర్చుకుంటున్నారు.ఈ స్కూల్‌లో గిటార్, థియేటర్ ఆర్ట్, కీబోర్డ్, కూచిపూడి, కర్ణాటక ఓకల్, హిందుస్థాన్ ఓకల్, వైలెన్, కథక్, మృదంగం, తబల, డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ వంటి పలు కళలలో శిక్షణ ఇస్తున్నారు. దర్శకుడి సానుకూల స్పందన విద్యార్థులు మరియు తల్లిదండ్రుల విన్నపం పట్ల దర్శకుడు వేణు శ్రీరామ్ సానుకూలంగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ, తప్పకుండా స్కూల్‌ను సందర్శిస్తానని, మరియు ప్రతిభ ఉన్న విద్యార్థులకు సినీ రంగంలో అవకాశం కల్పించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గురుకుల రాష్ట్ర పేరెంట్ కమిటీ సభ్యులు గోరుమతుల సురేందర్, రాజేశ్వర్, పవన్తో పాటు విద్యార్థులు హరిణి, ఋషిద, సాయి ధర్శని, శ్రీకేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి



**మల్యాల, అక్టోబర్ 05(మన వార్త ప్రతినిధి)**
మల్యాల మండలం మ్యాడంపెల్లి గ్రామానికి చెందిన పూకంటి శ్రీపాల్ రెడ్డి (47) ఆదివారం ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు. ఎలక్ట్రీషియన్ గా జీవనం సాగిస్తున్న క్రమంలో ఇదే గ్రామానికి చెందిన మిర్యాల అవంతి వ్యవసాయ బావికి చెందిన మోటార్ను రిపేర్ చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి పక్కనే ఉన్న బావిలో పడి మృతి చెందినట్లు మృతుడి భార్య ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## సెంట్రింగ్ లేబర్ యూనియన్ సభ్యుడు పొట్ట లక్ష్మీ నర్సయ్య మృతి పట్ల సంతాపం



**కోరుట్ల అక్టోబర్ 05 మన వార్త ప్రతినిధి**
మెట్‌పల్లి సెంట్రింగ్ లేబర్ యూనియన్ సభ్యుడు పొట్ట లక్ష్మీ నర్సయ్య పది రోజుల క్రితం మృతిచెందడంతో ఆయన స్మరణార్థం సంఘం తరఫున ఆదివారం సంతాప సభ నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు పొట్ట ప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం ప్రారంభమై, రెండు నిమిషాల మౌనం పాటించి నర్సయ్య ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు సంఘం సభ్యులందరూ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడుతూ నర్సయ్య మరణం సంఘానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ప్రతి సభ్యుడు తమ భవిష్యత్ భద్రత కోసం అందుబాటులో ఉన్న ఇన్సూరెన్స్ పాలసీలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ లేబర్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో మాదిగల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం...



**ఇల్లంతకుంట,అక్టోబర్ 5 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఆదివారం "మాదిగల ఐక్య వేదిక" ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలకు అతీతంగా మండల మాదిగల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ,ఇల్లంతకుంట మండలంలోని వివిధ రాజకీయ పార్టీలలో కొనసాగుతున్న మాదిగలకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ''జెడ్పిటిసి,ఎంపీటీసీ'' టికెట్లు కేటాయించాలి అని డిమాండ్ చేశారు.మాదిగలను కేవలం జండాలు మోయడానికి, ధర్నాలు చేయడానికి మాత్రమే వాడుకుంటున్న రాజకీయ పార్టీలు,వారిని రాజకీయంగా ఎదగనివ్వడం లేదని వారు విమర్శించారు.మాదిగ సమాజంలో రాజకీయ చైతన్యం అవసరమని పిలుపునిచ్చిన వారు,ఈ నెల 8న జరగనున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనం లో మండల పరిధిలోని అన్ని గ్రామాల మాదిగలు భారీగా తరలి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాదిగల ఐక్య వేదిక మండల కన్వీనర్ సావనపెల్లి రాకేష్,సీనియర్ నాయకులు తడ్కపెల్లి భూమయ్య,పసుల వెంకన్న,గన్నేరం నర్సయ్య,కంసాల మల్లేశం,గుండ్రెడ్డి రాజు,పసుల నరేష్,జేరిపోతుల పౌల్,మంద రాజు,పట్నం మహేందర్,బొడ్డు వెంకటేష్,కడగండ్ల నరేష్,చిట్యాల మదు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం వెంకటస్వామి (కాక) జయంతి వేడుకలు



**గంభీరావుపేట. అక్టోబర్ 5 మనవార్త ప్రతినిధి..** ఘనంగా నిర్వహించారు ఈరోజు గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్య వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో పంచశీల విజ్ఞాన కేంద్రంలో స్వర్గీయ గడ్డం వెంకటస్వామి జయంతిని పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని, 75 వేల మందికి పక్కా ఇళ్లను నిర్మించారనీ, ఏకకాలంలో 100కు పైగా సంఘాలకు అధ్యక్షుడిగా పనిచేశారనీ కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు వివిధ కార్మిక రంగాలలో పనిచేసిన కార్మికులకు పెన్షన్ ప్రవేశపెట్టారాణి ఆశయాలను ముందుకు కొనసాగించాలని, జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల.జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కాక 1969లో తొలి తెలంగాణ ఉద్యమంలో ముషీరాబాద్ జైల్లో బుల్లెట్ గాయలతో జైలు జీవితం గడిపి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ఘనత గుడిసెల వెంకటస్వామి కాకదే సోనియాగాంధీతో మాట్లాడి తెలంగాణ కోసం పూర్తి వివరాలు సోనియా గాంధీకి వివరించిన వ్యక్తి కాక ఈరోజు రిటైర్ అయిన ఎంప్లాయిస్ ఉద్యోగస్తులకు పింఛన్ మంజూరు చేయించిన ఘనత కాకదే ఈరోజు రేషన్ బియ్యం తీసుకుంటున్నామంటే కాక చేసిన పుణ్యమే సింగరేణి కార్మికుల కోసం కృషి చేసిన ఘనత కాకాదే మాల జాతికి ఎంతో కృషి చేశారు స్వర్గీయ వెంకట స్వామి అంబేద్కర్ ఆశయాలను భుజాన వేసుకొని దళిత జాతి కోసం ఎంతో సేవ చేశారు వారి ఆశలను కొనసాగిస్తూ జాతి కోసం పనిచేయాలని జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ల శివ శ్రీనివాస్ కుమార్ నాయకులు టేకుమల్ల బాలయ్య బరిగేల అభిలాష్ తోడేటి సుదర్శన్ దోసల వికాస్ బాబు టేకుమల్ల రాజు జీడిరమేష్ మద్దెల బాల్ దోసల రామచంద్రం పత్తిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని ఆత్మహత్య...



**గంభీరావుపేట అక్టోబర్ 5 మనవార్త ప్రతినిధి.** ముచ్చర్ల.గ్రామానికి చెందిన కొల సతీష్ S/Oఅత్తయ్య అను నతడు జీవనోపాధి నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్లి తిరిగి నాలుగు సంవత్సరాలు క్రితం ఇంటికి తిరిగి వచ్చినాడు, అప్పటినుండి ఏ పని చేయక తాగుడికి బానిసై ఆర్థిక సమస్యలతో మానసికంగా కృంగిపోయి జీవితం పై విరక్తి చెంది ఈరోజు ఉదయం దాదాపు 6:30 గంటలకు తన ఇంటిలో ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని చనిపోయినాడు అని భార్య కోల జ్యోతి ఫిర్యాదు ఇవ్వగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని గంభీరావుపేట ఎస్సై పి. అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మంచాల శ్రీను పుట్టినరోజు వేడుకలు

**-ఒక స్ఫూర్తిదాయక వ్యక్తిత్వానికి పుట్టినరోజు శుభాకాంక్షలు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ ఐదు (మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం ప్రాంతానికి గర్వకారణమైన వ్యక్తి మంచాలశ్రీను సమాజ సేవలో అంకితభావంతో పనిచేసిన వ్యక్తి, ప్రత్యేకంగా ఫిజికల్ హ్యాండిక్యాప్ ఉన్నప్పటికీ తన జీవితం ద్వారా ఇతరులకు మార్గదర్శకుడిగా నిలిచిన గొప్ప యోధుడు.రేపు ఆయన పుట్టినరోజు వేడుకలు సుజాతనగర్ సెంటర్లో ఘనంగా జరగనున్నాయి.ఆయన జీవన ప్రయాణం మంచాల శ్రీను చిన్నప్పటి నుంచే కష్టాలను ఎదుర్కొన్నారు.శారీరక పరిమితులు ఉన్నప్పటికీ, ఆయన మనోబలం మాత్రం అసాధారణం.తన దివ్యాంగతను ఒక అడ్డంకిగా కాకుండా సమాజ సేవకు ప్రేరణగా మార్చుకున్నారు.ఆయన జీవితం మనకు చెబుతుంది మన శరీరం బలహీనమై ఉండవచ్చు, కానీ మనసు బలహీనమైతేనే మనం ఓడిపోతాం సమాజానికి చేసిన సేవలు దివ్యాంగుల హక్కుల కోసం పోరాటం ఆయన దివ్యాంగుల సమాజ హక్కులు, ప్రభుత్వ పథకాల సద్వినియోగం, మరియు ఆత్మగౌరవం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు.యువతలో చైతన్యం సుజాతనగర్ ప్రాంత యువతలో సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తి, మరియు ఐక్యతను పెంచడంలో కీలక పాత్ర పోషించారు.సహాయ కార్యక్రమాలు పేదలకు ఆహారం, దుస్తులు, విద్యా సహాయం అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటారు.మానవతా దృక్పథం ఆయన సేవ కేవలం ఒక వర్గానికి కాకుండా ప్రతి మనిషి మానవత్వం పట్ల గౌరవం కలిగి ఉండాలని చెప్పే స్ఫూర్తి.సుజాతనగర్ ప్రజల గౌరవం సుజాతనగర్ ప్రజలందరూ మంచాల శ్రీను ప్రేమతో, గౌరవంతో చూసుకుంటారు.ఆయన పుట్టినరోజు వేడుకలు ప్రతి సంవత్సరం ఒక సామాజిక ఉత్సవంగా మారాయి.పిల్లల నుండి పెద్దల వరకు, అందరూ కలసి ఆయన సేవలను గుర్తు చేసుకుంటారు.ఆయన ఆత్మగౌరవ పోరాటం ఫిజికల్ హ్యాండిక్యాప్ అయినప్పటికీ,ఆయన ఎప్పుడూ తలదించుకోలేదు.తనలాంటి అనేక మంది దివ్యాంగులకు హక్కులపై అవగాహన కల్పించి "దివ్యాంగం కాదు, దివ్యమైన శక్తి ఉన్న మనం" అనే భావాన్ని సమాజంలో నాటారు.సమాజానికి ఆయన స్ఫూర్తి మంచాల శ్రీను చూపించిన దారి మనందరికీ ఒక జీవన పాఠం.అయన చెబినది సమాజం మనం మారితేనే మారుతుంది. మనం లొంగకపోతే ప్రతి బలహీనత కూడా మన బలంగా మారుతుంది.మంచాల శ్రీను పుట్టినరోజు వేడుకలు కేవలం ఒక వ్యక్తి పుట్టినరోజు కాదు,ఇది సేవా భావం, ధైర్యం, ఆత్మగౌరవం, మరియు మానవతా విలువలకు ఇచ్చే గౌరవం.ఆయనజీవితంప్రతిమనిషీ కీ ఒక స్ఫూర్తి కష్టాలు ఎంత ఉన్నా, మనసు బలంగా ఉంటే ఏదీ అసాధ్యం కాదు అని చూపిన ఆదర్శం.సుజాతనగర్ ప్రజలందరి తరపున,మంచాల శ్రీను జన్మదిన శుభాకాంక్షలు.మీ ఆరోగ్యం, ఆనందం, మరియు సేవా యాత్ర ఎల్లప్పుడూ కొనసాగాలని కోరుకుంటున్నాం.సమాజం కోసం బ్రతికినవారే నిజమైమహానుభావులు.



## కోదాడ బస్టాండ్ లో ప్రయాణికుల రద్దీ



**కోదాడ అక్టోబర్ 05(మన వార్త ప్రతినిధి)** దసరా పండుగ సందర్భంగా కోదాడ ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులతో కిక్కిరిసింది. ఉదయం నుంచి ప్రయాణికుల తాకిడి పెరగడంతో సరిపోను బస్సులు అందక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.దసరా పండుగ ముగియడంతో వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారు తిరుగు ముఖం పట్టడంతో ప్రయాణికులు గంటలు తరబడి బస్సుల కోసం చంటి పిల్లలతో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొన్నది. ముఖ్యంగా ఖమ్మం, మిర్యాలగూడ రూట్లలో వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## పార్థసారథి సినిమా థియేటర్లలో తిను బండరాల పై అధిక ధరలు : పట్టించుకోని సంబంధిత అధికారులు



**కల్వకుర్తి.అక్టోబర్ 5 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి పట్టణం లోని పార్థసారథి థియేటర్ లో సినిమా చూడటానికి వెళ్ళినప్పుడు విరామం సమయంలో ప్రేక్షకులు పాప్కాన్. కూల్ డ్రింక్,పప్స్, కొనడం జరుగుతుంది అయితే ఆ పదార్థాలు నాసిరకంగా ఉండడం బయట పది రూపాయలకు దొరికేవి థియేటర్లలో 50 నుండి 100 రూపాయలుతీసుకుంటున్నారు.ప్రేక్షకుల జేబుకు భారీ చిల్లు పడుతుంది. కల్వకుర్తి పట్టణంలోని నాగర్ కర్నూల్ రోడ్ లో ఉన్న మైత్రి (పార్థసారథి) థియేటర్ లో సినిమా చూడటానికి వెళ్లే ప్రేక్షకులకు అమ్మే పదార్థాలు ఎక్కువ రేటుకు విక్రయాలు చేస్తున్నారు ఇదేంటి అని రిపోర్టర్ గా అడుగుతే కొంటె కొను లేకుంటే లేదు.నువ్వు ఏ అధికారికి చెప్పినా భయపడేది లేదు.మాకు అధికారులు కొత్త కాదు నువ్వు న్యూస్ చేసిన మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు అనే సమాధానం చెప్తున్నారు.థియేటర్లలో బయట ఆహారాన్ని అనుమతించక పోవడం వలన ప్రేక్షకులకు ప్రత్యామ్నాయ మార్గం లేకపోవడంతో ఒక మినరల్ వాటర్ బాటిల్ బయట 20 రూపాయలకు దొరుకుతే,లోపల మాత్రం నీరు మూడు నాలుగు రెట్లు అధిక ధరకు అమ్ముతున్నారు, కూల్ డ్రింక్స్ఎక్కువరేట్లకుఅమ్ముతున్నారు.దీని ద్వారా ప్రేక్షకులకు తీవ్రఇబ్బందులుతలెత్తుతున్నాయి.ఉత్సాహంగా సినిమా వినోదం చూడటానికి వెళ్లే ప్రేక్షకులను ఆసరాగా చేసుకుని ధనార్జన ధ్యేయంగా తిను బండరాలపైఅధికధరలకుఅమ్ముతున్నారు.సినిమా ప్రేక్షకులు అసంతృప్తిని వ్యక్తం చేస్తూ పలువురు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఎక్కువ ధరకు నాసిరకం ఆహార పదార్థాలు సినిమాకు వచ్చే ప్రేక్షకులకు అమ్ముతున్న థియేటర్ల లపై కఠిన చర్యలు తీసుకోవాలని కల్వకుర్తి ప్రేక్షక లోకం కోరుతుంది.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠినంగా ఉండాలి



**కోదాడ అక్టోబర్ 05 (మన వార్త ప్రతినిధి)** చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను హుజూర్ నగర్ సీఐ చమందరాజు, ఎస్సై మోహన్ బాబు కలిసిన సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడారు.. కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు సమర్థవంతంగా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షుని నియామకం..



**జమ్మికుంట, అక్టోబర్ 05( మన వార్త ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జమ్మికుంట మండల అధ్యక్షుడుగా రాచపల్లి రాజ్‌కుమార్ నియమితులయ్యారు. కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దల జితేందర్ ఉత్తర్వుల మేరకు, జమ్మికుంట సేవాదళ్ మండల అధ్యక్షులకి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి ప్రణవ్ బాబు, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు పత్తి మధుబాబు, సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షులు నరెడ్ల వినోద్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు.తదంతరం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జమ్మికుంట మండలం అధ్యక్షులు రాచపల్లి రాజ్‌కుమార్, ప్రణవ్ బాబు కు మరియు జిల్లా అధ్యక్షులు పత్తి మధుబాబు కు కృతజ్ఞతలు తెలిపారు.

## మునగాల లో 'గెలుపు గుర్రాల' వేట




**మునగాల అక్టోబర్ 05(మన వార్త ప్రతినిధి కందిబండ హరీష్)** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మునగాల మండల రాజకీయం రసవత్తరంగా మారింది.ఎన్నికల రణరంగంలో విజయం కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ప్రధాన పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ముఖ్యంగా, అధికార, ప్రతిపక్ష పార్టీలు 'గెలుపు గుర్రాల' కోసం అన్వేషణ ముమ్మరం చేశాయి. అంగబలం, ఆర్థికబలం, ప్రజల్లో పట్టు ఉన్న నాయకుల కోసం గాలింపు పెంచాయి.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేస్తాం..



**జమ్మికుంట, అక్టోబర్ 05( మన వార్త ప్రతినిధి):** భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి నేతృత్వంలో ఆదివారం స్థానిక సంస్థల ఎన్నికల మండల స్థాయి సన్నహాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఇల్లందకుంట జడ్పీటీసీ ప్రభారీ ఆకుల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే దిశగా అత్యధిక స్థానాల్లో ఎంపీటీసీలు, జడ్పిటిసిని గెలిపించుకోవడానికి ప్రతి ఒక్క కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఇల్లందకుంట మండల ప్రజలు, భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ఎంపీటీసీగా, జడ్పిటిసిగా గెలిపించడానికి సిద్ధంగా ఉన్న తరుణంలో, మనం మరింత కష్టపడుతూ ప్రజల మన్ననలు పొంది అత్యధిక స్థానాల్లో ఎంపీటీసీ స్థానాలను, జడ్పిటిసి స్థానాన్ని కైవసం చేసుకొని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కి కానుక ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప్పుల రమేష్,కంకణాల రవీందర్ రెడ్డి, నల్ల లింగారెడ్డి, కొత్త శ్రీనివాస్, కంకణాల సురేందర్ రెడ్డి,అబ్బిడి తిరుపతి రెడ్డి,ఇంగ్లే ప్రభాకర్, అంతం ఎల్లారెడ్డి, మట్ట పవన్, తాళ్ల పాపిరెడ్డి,ఉప్పు దుర్గయ్య, జంగం సమ్మయ్య, జోడు సంపత్, బండి రమేష్,ఇంగ్లే రమేష్, పలకల కిషన్ రెడ్డి, గురుకుంట్ల సంజీవ్, జలపతి, శ్రీధర్,చదువు సాయిరెడ్డి, గొర్రె ఓదెలు, తిప్పరబోయిన సమ్మయ్య,శ్రీరాముల రమేష్, మద్దూరి మల్లేష్, ఏనుగు సురేందర్ రెడ్డి, రాజా అంఖుషవాలి, మొత్కూరి మహేష్,రవీందర్, రాయమల్లు, స్వామి దాస్,మాదాసు మొగిలి, శానబోయిన శ్రీనివాస్,రామ్ శివ, రవి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరుకొండ పేట ఎంపీటీసీగా అధిష్టానం అవకాశం ఇస్తే పోటీ చేస్తా నర్సిరెడ్డి



**కల్వకుర్తి.అక్టోబర్ 05 మన వార్త ప్రతినిధి** 16 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఊరుకొండపేట అభివృద్ధి చేసి చూపిస్తానాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఉరుకొండ పేట గ్రామం రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు సంబంధించిన ఊరుకొండ పేట ఎంపీటీసీ రిజర్వేషన్ జనరల్ గా ప్రకటించిందని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అవకాసం ఇస్తే ఊర్కొండ పేట ఎంపీటీసీగా పోటీ చేస్తానని ఊర్కొండ మండలం ఊరుకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నర్సిరెడ్డి పార్టీ కార్యకర్తలతో ప్రజలతో సంప్రదింపులుజరుపుతున్నారు.గత 16 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని ప్రజలకు ఎన్నో సేవలు చేశానని నర్సిరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా కాంగ్రెస్ పార్టీ వీడలేదని.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదేశిస్తే వారి ఆశీస్సులతోఎం.పీ.టీ.సీ.గా పోటీ చేసి విజయం సాధిస్తానని.ఎంపిటిసి పరిధిలోని గ్రామాల అభివృద్ధి చేస్తానని ప్రజలతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నారు.

# భారతదేశం విశ్వగురు స్థానాన్ని చేరుకోవాలి...

**–కరీంనగర్ విభాగ్ సంపర్క ప్రముఖ ఎన్నమనేని అశోక్ రావు...**

**ఇల్లంతకుంట,అక్టోబర్ 05 (మన వార్త ప్రతినిధి)** ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఆర్యవైశ్య భవన్ లో రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ దశమి ఉత్సవం లో ముఖ్య వక్త కరీంనగర్ విభాగ్ సంపర్క ప్రముఖ్ ఇనమనేని అశోక్ రావు పాల్గొన్నారుఈ సందర్భంగా



మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 1925 ప్రారంభమైందని అన్నారు.2025 విజయదశమి నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంది అన్నారు.శతజయంతి ఉత్సవాల్లో భాగంగా రాబోయే రోజులలో జనజాగరణ,హిందూ సమ్మేళనాలు,యువకుల సమ్మేళనాలు,ప్రతిష్ట వ్యక్తుల సమ్మేళనాలు, కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరముల కాలంలో అయోధ్యలో రామ మందిర నిర్మాణం,370 ఆర్టికల్ రద్దు, తిరుమలలో ఏడుకొండలను,రామసేతును కాపాడుకోవడం లాంటివి అనేక విజయాలు సాధించాం అన్నారు.వరదలు తుఫాను సమయాలలో కూడా సేవా కార్యక్రమాలను నిర్వహించడం,భారతదేశంతో పాకిస్తాన్ చైనా యుద్ధ సమయాలలో సైనికులకు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు సహకారం అందించారు అని తెలియజేశారు.ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆర్ఎస్ఎస్ నిలబడింది అన్నారు.ఆర్ఎస్ఎస్ లో తయారైనటువంటి స్వయంసేవకులు వివిధ రంగాలలో పనిచేస్తున్నారని అన్నారు.పంచ పరివర్తన లో భాగంగా సమాజంలో కుల మత భేదం లేకుండా ఉండడం,పౌర విధులు నిర్వర్తించడం,స్వదేశీ వస్తువులను వినియోగించడం,పర్యావరణాన్ని పరిరక్షించడం,కుటుంబ విలువలను కాపాడుకోవడం, పాటించడం విషయాలను తెలియజేయాలని చెప్పారు.ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథి హరికృష్ణ రెడ్డి,జిల్లా సహ శారీరక్ ప్రముఖ్ ఎలిగేటి వంశీకృష్ణ,జిల్లా పర్యావరణ ప్రముఖ్ బత్తిని ఆంజనేయులు,ఖండ కార్యవాహ తాటిపల్లి మహేష్, ఖండ వ్యవస్థ ప్రముఖ్ కాసుపాక కిషన్,శారీరక్ ప్రముఖ్ కంకటి శ్రీకాంత్,సంపర్క్ ప్రముఖ్ చల్ల సాగర్, సేవా ప్రముఖ్ బొల్లం ధనుంజయ్,బౌద్ధిక్ ప్రముఖ్ నాగసముద్రాల బాలకృష్ణ, నార్ల రాంకిషన్,ఈదుల రవీందర్ రెడ్డి,వివిధ గ్రామాల స్వయం సేవకులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో మిషన్ భగీరథ నీటి సరఫరా ట్యాంకు...



**చిన్న శంకరంపేట అక్టోబర్ 5( మన వార్త ప్రతినిది)** చిన్న శంకరంపేట మండలం మల్లుపల్లి గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా చేసే ట్యాంకు శీథిలావస్థకు చేరుకుంది. గ్రామంలో మిషన్ భగీరథ తాగునీరు సరఫరా చేయడానికి ఉన్న ఒకే ఒక్క ట్యాంకు మాత్రమే.ఎప్పుడు కూలుతుందో తెలియని ప్రమాదకర స్థితిలో ఉన్న ఇట్టి ట్యాంకు ద్వారా ప్రతిరోజు గ్రామంలో ఇంటింటికి నీటిని సరఫరా చేస్తున్నారు. శిథిలావస్థకు చేరుకొని ప్రమాదకర స్థాయిలో ఉన్నటువంటి ఇట్టి మిషన్ భగీరథ ట్యాంకును తొలగించి అక్కడ నూతనంగా ట్యాంకు నిర్మించే విధంగా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# డి జిపి శివధర్ రెడ్డిని కలిసిన వెలిచాల రాజేందర్ రావు..



**కరీంనగర్,అక్టోబర్ 05( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి, ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీ విజయ్ కుమార్ ను హైదరాబాదులో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మర్యాద పూర్వకంగా కలిశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన డిజిపి, ఇంటిలిజెన్స్ అడిషనల్ డీజీ లకు రాజేందర్ రావు పూలబోకెలు అందించి శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా వారికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిజిపితో పలు అంశాలపై వెలిచాల రాజేందర్ రావు చర్చించారు. తెలంగాణ పోలీస్ శాఖకు దేశంలో మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని రాజేందర్ రావు పేర్కొన్నారు. పోలీస్ శాఖలో చేపట్టిన విప్లవాత్మక కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తున్నా యని తెలిపారు. పోలీస్ శాఖ బాధితులకు అండగా నిలుస్తూ నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవడంలో దేశంలోనే ముందంజలో ఉందని అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ కొత్త డీజీపీ సారధ్యంలో పోలీస్ శాఖ అత్యుత్తమైన సేవలందిస్తూ మరింతగా ప్రజల అభిమానాన్ని చురగొనాలని రాజేంద్ర రావు ఆకాంక్షించారు. శాంతిభద్రతల పరిరక్షణలో అహర్నిశలు కృషి చేస్తున్న పోలీస్ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సేవాదళ్ అధ్యక్షుల నియామకం...



**జమ్మికుంట/ హుజూరాబాద్,అక్టోబర్05 ( మన వార్త ప్రతినిధి):** కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దల జితేందర్ ఉత్తర్వుల మేరకు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ మండల మరియు టౌన్ అధ్యక్షుల కి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి ప్రణవ్ బాబు, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు పత్తి మధుబాబు,కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షులు నరెడ్ల వినోద్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. హుజురాబాద్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి కృష్ణా, జమ్మికుంట టౌన్ కాంగ్రేస్ సేవాదళ్ అధ్యక్షులు బండి పవన్, జమ్మికుంట మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు రాచపల్లి రాజకుమార్, వీణవంక కాంగ్రేస్ సేవాదళ్ అధ్యక్షులు ఆవల రామకృష్ణ, ఇల్లంతకుంట కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు గంధం రవీందర్, కమలాపూర్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు శనిగారపు రమేష్ కుమార్ కు నియామక పత్రాలను అందజేశారు. తదంతరం అధ్యక్షులు అందరూ ప్రణవ్ బాబు ని మరియు జిల్లా అధ్యక్షులు పత్తి మధుబాబు లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఫిట్స్ తో యువకుడు మృతి..

**జమ్మికుంట, అక్టోబర్ 05( మన వార్త ప్రతినిధి)**

మూర్ఛ వ్యాధితో తన కుమారుడు మృతి చెందాడని తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రామకృష్ణ తెలిపారు.సీఐ వివరాల ప్రకారం కొరపల్లి గ్రామానికీ చెందిన ఫీట్ల కేశమ్మ, సమ్మయ్య దంపతులకు ఇద్దరు కుమారులు ఒక కూతురు చిన్న కొడుకు రాజశేఖర్ (28) కొంత కాలంగా మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నాడు.ఆదివారం తల్లి కూలీ పనికి వెళ్లగా రాజశేఖర్ గ్రామ చెరువులో చేపలు పట్టడానికి వెళ్ళాడు. ఆ సమయంలో ఫిట్స్ రావడంతో చెరువులో మునిగి మృతి చెందినట్లు మృతుని తల్లి కేశమ్మ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# రోడ్డు ప్రమాద బాధితుడికి ఎమ్మెల్యే సంజయ్ తక్షణ సహాయం



–ప్రథమ చికిత్స, ఆర్థిక సాయం అందించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు...

**కోరుట్ల అక్టోబర్ 05 మన వార్త ప్రతినిధి** కోరుట్ల శాసనసభ్యులు (ఎమ్మెల్యే) డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తన నియోజకవర్గంలో జరిగిన రోడ్డు ప్రమాద బాధితుడికి తక్షణమే స్పందించి, మానవత్వాన్ని చాటుకున్నారు. మెట్‌పల్లి లోని కొత్త బస్టాండ్ సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఎమ్మెల్యే సంజయ్ ఆర్థిక సాయం అందించడమే కాక, మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వివరాల్లోకి వెళితే, ఇబ్రహీంపట్నం మండలం, కోమటి కొండాపూర్ గ్రామానికి చెందిన యేలేటి శ్రీధర్ అనే వ్యక్తి మెట్‌పల్లి కొత్త బస్టాండ్ వద్ద జరిగిన ప్రమాదంలో గాయపడ్డారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు.అక్కడ గాయాలతో ఉన్న శ్రీధర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే, వెంటనే అతనికి ప్రథమ చికిత్స అందించేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం శ్రీధర్‌కు తగిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అత్యవసరంగా మెరుగైన వైద్యం అందించేందుకు, ఆయన్ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేలా ఎమ్మెల్యే స్వయంగా ఏర్పాట్లు పర్యవేక్షించారు.ప్రజల కష్టసుఖాల్లో, ఆపదల్లో ఎల్లప్పుడూ అండగా ఉంటూ తక్షణమే స్పందించే ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పట్ల స్థానిక ప్రజలు, బాధితుడి కుటుంబ సభ్యులు ప్రగాఢమైన కృతజ్ఞతను వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్ కంచుకోట ఇల్లంతకుంట మండలం..




**జమ్మికుంట, అక్టోబర్ 05( మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలం బిఆర్ఎస్ కు మొదటి నుంచి కంచుకోటనే అని రాబోయే అన్ని ఎన్నికల్లో ఇల్లంతకుంట మండలం క్లీన్ స్వీప్ చేస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజురాబాద్ నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతును రాజుగా చేయాలని తపనతో రైతులను గుండెల్లో పెట్టుకొని చూసుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కాపాడుకున్నాడని అన్నారు.హుజురాబాద్ నియోజకవర్గానికి కెసిఆర్ వందల కోట్లు వెచ్చించి అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హుజురాబాద్ నియోజకవర్గం లో కనీసం తట్టెడు మన్ను కూడా పోయలేదని అన్నారు. ముఖ్యంగా రైతుల విషయంలో మరి దారుణంగా తయారైందని 24 గంటల కరెంటు ఇవ్వడం లేదని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదని, రైతుబంధు రైతు బీమా విషయంలోనూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి లతోపాటు మున్సిపల్ ఎన్నికల్లోను హుజురాబాద్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ జండా ఎగరవేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల తొమ్మిది నుంచి ఎంపీటీసీ, జడ్పిటిసిల నామినేషన్ ప్రక్రియ మొదలుపెడదామని అన్నారు. ఒక్కో గ్రామం నుంచి బిఆర్ఎస్ సైనికులంతా కలిసి ఒకే అభ్యర్థిని సూచించాలని అభ్యర్థి కోసం కష్టపడి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సింగిల్ విండో వైస్ చైర్మన్ కొంరెల్లి మాజీ ఎంపిపి పావని వెంకటేష్, మాజీ మునిసిపల్ చైర్మన్ రామస్వామి, మరియు సీనియర్ నాయకులు చొక్కా రంజిత్ గణపతి, బీ ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు

# నిరుపేద కుటుంబనికి ఆసుపత్రి ఖర్చులకు ఆర్థిక సహాయం



**వెంకటాపురం అక్టోబర్ 5 మానవార్త** వీరభద్రవరం గ్రామం వెంకటాపురం మండలం ములుగు జిల్లా వెంకటాపురం మండలం విరభద్రవరం గ్రామంలో గత సంవత్సర కాలంగా నిరుపేద కుటుంబనికి చెందిన మంచర్ల రూపులు ఆరోగ్య సమస్యలతో బాధపడుతు, ఉండటానికి సరైన ఇల్లు లేక ఇబ్బందిపడుతు,ఆసుపత్రిలో వైద్య ఖర్చుల నమిత్తం మంచర్ల రూపులు కుటుంబానికి సహాయం చేయాలని విషయం తెలుసుకొన్నా గ్రామంలోనీ జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్ తమ వంతు సాయం కింద 3 వేల రూపాయలు, 25 కేజీల బియ్యం బస్తా అందజేసారు.నీరుపేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు,సోలం సుధాకర్,సొలం ఓంపతి,పోడెం సురేష్, మాటూరి వెంకటేష్,బంద రాము, గగ్గురి రమేష్,బట్ట నారాయణ, దర్రాజు దామోదర్, చీడెం రుశ్వేశ్వరరావు,చీడెం పుల్లయ్య,బట్ట శేఖర్, సొలం చంటి, పూణెం రాజేష్,బట్ట నాగేస్, బట్ట శ్రీనివాసరావ్,కొక్కురి రాజు,మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు,సొలం సతీష్,పుణ్యం లక్ష్మణరావు,బంద రాములు,పొనగంటి కృష్ణారావు, పొనగంటి ప్రసాద్,బట్ట మోహన్ రావు,ఎక్కిపోయిన సాయికిరణ్, దర్రాజు గురుమూర్తి, మంచెర్ల నరేష,బట్ట పురుషోత్తం. బంద శ్రీకాంత్, కొప్పుల ప్రసాద్,మంచర్ల రమేష్,మంచర్ల జక్కులు,మాటూరి సుదర్శన్, మంచర్ల అబ్బరాజు, కుంట సందీప్,బంధ సాంబం, కుంట సంపత్,సొలం నాగేశ్వరరావు, మంచెర్ల వెంకటేశ్వరరావు కుంట ఆదినారాయణ,కంటెం ఆదినారాయణ,కొంగురి శాసంత్, కంటం ప్రణయ్,లంజపల్లి చంటిబాబు, గుద్దేటి చరణ్,ఇండ్ల శివకుమార్, గద్దల ధనుంజయ్, కట్టం అభిషేక్,గుద్దేటి అరుణ్, మంచర్ల పురుషోత్తం,మాంచెర్ల రాంబాబు, మాంచెర్ల స్రవంతి,బొల్లె సుశీలా,బట్ట భద్రమ్మ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అభినందించారు.

# బిల్డింగ్ పై నుండి పడి వ్యక్తి మృతి...



**వెంకటాపూర్, అక్టోబర్5( మన వార్తా ప్రతినిధి )**

ములుగు జిల్లా కేంద్రంలోని ఓ ప్రభుత్వ కార్యాలయానికి నూతనంగా చేపడుతున్న బిల్డింగ్ పనులకు వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద కులానికి చెందినసిరి పెల్లి రాజయ్య50 అనుఇతను రోజు ఆదివారం ఉదయం బిల్డింగ్ పనులను చేస్తుండగా భవనంపై ఇనుప పైపు మోస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి వెంటనే సివిల్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. కాగా నిరుపేద కుటుంబానికి చెందిన సిరిపిల్లి రాజయ్య కుటుంబాన్ని 50 లక్షలు సహాయం అందించాలని ఎమ్మార్పీఎస్ సంఘాలు కోరుతున్నారు

# యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు స్థానిక ఎన్నికల కోసం సిద్ధంగా ఉండాలి...



**వెంకటాపూర్, అక్టోబర్5( మన వార్త ప్రతినిధి )**

మంత్రి వర్యులు సీతక్క ఆదేశాల మేరకు మరియు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల ప్రకారం రాబోయే ఎన్నికల గెలుపే లక్ష్యంగా,ఎన్నికల సన్నహద్ధమై యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని యువనాయకులు ములుగు శ్రీగట్టమ్మ తల్లి దీవెనలు తీసుకుని ఎన్నికలకు సిద్ధం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి–ఫ్రంజల్,ములుగు మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు–కాసర్ల రాజు,జిల్లా యువజన నాయకులు–కన్నం మహేందర్,బండి రమేష్,పాడుగుల రామకృష్ణ రాజ్ కుమార్, అరవింద్ మరియు యూత్ నాయకులు పాల్గొన్నారు.